# పి. హెచ్. డి

## అడివి సూర్యకుమారి

యథాలాపంగా 'విద్యాధరి' పత్రిక తిరగేస్తున్న సందీప్ కళ్ళు ఒక చోట అతుక్కుపోయినట్లుగా ఆగిపోయాయి.

13వ శతాబ్దపు కవి 'ప్రణవ' రచించిన కొన్ని పద్యాలు అందులో ప్రచురించబడ్డాయి. రెండు పేజీల నిండా దాదాపు ఇరవైపద్యాలున్నాయి. పద్యాల క్రింద ఒక చిన్న కాలమ్ వుంది అందులో.

"'ప్రణవ' అనే ఈ కవి 1250–1350కి మధ్యకాలంలో జీవించినట్లు తెలుస్తోంది. కర్నూలు జిల్లాలోని కడలూరు గ్రామానికి చెందిన వాడీయన. ఈయన రచించిన ఈ పద్యకావ్యంలో చివరి పద్యాలు నష్టమైపోగా ఆనంతరికులైన కవులెవరో వాటిని పూరించారు!"

అని మాత్రం వ్రాసి వుంది.

సందీప్ ఆ పద్యాలను చదివాడు. వాటిలోని భావ గాంభీర్యానికి నూతన శబ్ద ప్రయోగానికి ఆశ్చర్యపోయాడు. ఏడువందల సంవత్సరాల క్రిందటి కవిలో ఇంతటి ఆధునిక భావాలా?

వెంటనే లెటర్‌పాడ్ తీసుకొని ఆ పత్రిక కార్యాలయం వారికి 'ప్రణవ' కవిని గురించి వ్రాసి, ఆయన పద్యాలను సేకరించి పంపిన ఆ రచయిత వివరాలు తెలియజేయమని ఉత్తరం వ్రాసి అప్పటికప్పుడే స్వయంగా వెళ్ళి పోస్ట్ చేశాడు.

నాల్గురోజులు గడిచాయి.

సందీప్ రోజూ కాలేజీనుండి రాగానే లెటర్ వచ్చిందేమోనని ఆశగా టేబుల్ వైపు చూసేవాడు. తల్లిని అడిగేవాడు. ఆవిడ రాలేదని చెప్పాక నిరాశగా కుర్చీలో చేరగిలబడి మళ్ళీ అదే పత్రిక తీసుకొని ఆ పద్యాలు చదవసాగాడు. చదివే కొద్దీ అతనికి నూతనమైన అర్థాలు, భావాలు స్ఫురింపసాగాయి.

సందీప్ కాలేజీలో లెక్చరర్‌గా ఐదేళ్ళబట్టి పనిచేస్తున్నాడు. రీసెర్చి చేయాలన్న కోరిక ఈ మధ్యనే తటస్థించింది. అయితే సబ్జక్టు ఏమిటి? అనేది మొదటి ప్రశ్న.

సందీప్ తన హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌ని అడిగాడు. 'నీ కెవరిమీద ఇంటరెస్ట్ వుందో వారి మీద చెయ్యి. విశ్వనాథగారు ఉండనే ఉండిరి ఒక భాండాగారంలాగా. ఆయన నవలలు, కథలు, కథానికలు, వ్యాసాలు, కావ్యాలు దేనిమీద చేయకూడదూ?" అన్నాడాయన.

'అమ్మో! విశ్వనాథే?' నాలాంటి సామాన్యుడు ఆయన రచనల మీద చేయుటమే! మరే ఇతర కవుల మీదైనా సరే చేస్తాను' అన్నాడు.

'సరే నీ ఇష్టం' అన్నారాయన.

సందీప్ ఈ ఇరవయ్యవ శతాబ్దపు మొదట్లో వున్న ఒక ప్రఖ్యాత నవలాకారుడిపై చెయ్యాలనుకున్నాడు. ఆయన రచయిత, కవి, చిత్రకారుడు, శిల్పి అన్ని కళల్లో అందెవేసిన చేయి. బహుముఖ ప్రజ్ఞాశీలి. ఆయన వ్రాసిన నవలలు, కథలు, గేయాలు, ఆయన రచించిన చిత్రాలు అన్నీ సేకరించాడు. వ్యాసాలు తయారుచేస్తున్నాడు. చాలా బిజీగా వ్రాస్తుండగా ఒకరోజు గుంటూరునుండి అతని స్నేహితుడు మూర్తి పనిమీద హైద్రాబాదొచ్చాడు.

'నువ్వు రీసెర్చి చేస్తున్నావని తెలిసింది. చాలా సంతోషం. ఎవరి మీదేమిటి? సబ్జక్టు ఏమిటి?' అడిగాడు మూర్తి.

'ఫలానా రచయిత నవలలమీద' అన్నాడు సందీప్.

'ఏమిటి! జోక్ చేస్తున్నావా?' అడిగాడు మూర్తి.

'లేదు. నిజంగా ఆయన మీదే. ఇదిగో ఆ ఫైలంతా దానికి సంబంధించిందే. ఇన్‌ఫర్‌మేషన్ సేకరిస్తున్నాను ముందుగా'' అని చూపాడా ఫైలు సందీప్. దాదాపు నూట యాభై పేజీలు వ్రాశాడు. చాలా వ్యాసాలు విమర్శలు కూడా ఆ రచయితపై వ్రాసి పెట్టాడు.

**వెనగ్గా ముడివేసిన పిలకా, నుదుట త్రిపుండ్రాలతో నరసింహాచార్యుల వారొచ్చారు. అలాంటి ఆకారాన్ని ఈమధ్య కాలంలో చూడకపోవటంతో సందీప్ కొన్ని సెకన్లు ఆయన్ని తదేకంగా చూసి నమస్కారం చేశాడు.**

మూర్తికి జాలేసింది. నిట్టూర్చి 'ఒర్నీ. ఆ రీసెర్చి చేసే ముందర ఎవరినైనా అడిగావా? అన్ని యూనివర్శిటీల పి.హెచ్‌డి పుస్తకాల లిస్టు చూడాలి. ఎవరెవరు ఏయే సబ్జక్టు మీద చేసింది తెలుస్తుంది. ఇప్పుడు నువ్వు చేస్తున్న ఈ సబ్జక్టుమీదే నాగార్జున యూనివర్శిటీలో ఓ అంధ లెక్చరర్‌గారు చేసి డాక్టరేట్ పుచ్చుకున్నాడు ఈ మధ్యే'

'ఆ!!' నిశ్చేష్టుడయ్యాడు సందీప్. నీరుగారిపోయాడు.

'నిజంగా!' అపనమ్మకంగా అడిగాడు మళ్ళీ ఆశ చావక. హాస్యాలేమిటి?

'నీ మీదొట్టు. ఈ విషయంలో దాపరికమేమిటి? మా తమ్ముడి కాలేజీలోనే అతడు లెక్చరర్' అన్నాడు మూర్తి.

సందీప్ కుర్చీలో చేరగిలబడ్డాడు. మూర్తి ఓదార్పుగా భుజం తట్టి "ఈ మాత్రానికే నిరుత్సాహపడితే ఎలా? ఇంక దేశంలో రైటర్సే కరువా? కాదేదీ కవిత కనర్హమని శ్రీశ్రీ అన్నట్లు రీసెర్చికి ఏది అనర్హం చెప్పు? కాకపోతే ఈసారైనా కాస్త నల్గురినీ కనుక్కొని నిర్ణయించుకో" అని సలహా ఇచ్చి చక్కాపోయాడు మూర్తి.

వ్రాసిన కాయితాలన్నీ చింపి పోగులుపెట్టి అగ్గిపుల్లగీసి అంటించి అవి మసయ్యాక కళ్ళు తుడుచుకున్నాడు. రెండు నెలల నిర్విరామకృషి అంతా నల్లని బూడిదైంది.

అప్పటినుండి అతడు రీసెర్చి పేరు తలవటం మానేశాడు. అప్పటికిప్పుడు ఈ 'ప్రణవ' పేరు విన్నప్పటినుండి ఏనాడో మనసులో మెదిలి తర్వాత అణగిపోయిన ఆ కోరిక మళ్ళీ కదిల్చిందతన్ని.

'ప్రణవ' కవిమీద రీసెర్చి చేస్తేనో!'

అన్న ఆలోచన ఆ రోజు 'విద్యాధరి'లో అతని పద్యాలు చదివినప్పుడే అనిపించింది. ఆ కవి వివరాలు తెలుపమని ఉత్తరం వ్రాసిన రోజునుండి రీసెర్చి గురించి ఆలోచనలు అతణ్ణి నిద్రపోనివ్వలేదు. నెల గడిచింది. ఆ సాహితీ పత్రిక మళ్ళీ వచ్చింది. మరికొన్ని ప్రణవ కవి పద్యాలు ప్రచురించారు. సందీప్ వాటిని చదివి చాలా ఆశ్చర్యపడ్డాడు. ఏమిటీ కవిత్వం? ఎంత అత్యాధునికమైన భావాలితనివి!' అతని కవిత్వంమీదే రీసెర్చి చెయ్యాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

ఆ పత్రిక కార్యాలయం వారికి మళ్ళీ ఉత్తరం వ్రాయబోతుండగా జవాబొచ్చింది.

"ప్రణవ అనే ఈ కవి గురించి ప్రచురించిన ఆ వివరాలు తప్ప మరేమీ తెలియవు. ఈ పద్యాలను సేకరించిన వ్యక్తి తన పేరు గుప్తంగా వుంచటం వలన పేరు తెలియదు. అడ్రస్ కూడా ఇవ్వలేదు. కాకపోతే సాహితీ పత్రిక కాబట్టి మాది చాలా ఉన్నత స్థాయిలో వుండి కాలగర్భంలో ఇంత కాలం మరుగునపడి నేటికి వెలుగులోకొచ్చిన ప్రణవ కవిత్వం మా పత్రిక ద్వారా ఆంధ్రలోకానికి పరిచయం కావడం మా అదృష్టంగా భావించి ప్రచురించాము. ఈ పద్యాలు సేకరించిన కవి చాలా ఉన్నతుడు. అతడే పారితోషికాన్ని ఆశించి ఈ పని చేసినట్లు లేదు. అతడొక సాహితీ పిపాసి అని మా ఉద్దేశ్యం" అని వ్రాసారు.

ఇది చదివి సందీప్ చాలాసేపు ఆలోచించాడు. కర్నూలు వెళ్ళి కడలూరులో ప్రణవ కవి గురించి ఏమైనా ఆధారాలు దొరుకుతాయేమోనని ప్రయత్నిద్దామనుకొని కాలేజీకి నాల్గురోజులు శలవుపెట్టి కడలూరుకి బయలుదేరాడు.

సందీప్ కడలూరులో బస్సు దిగేసరికి 11 అయింది. ఈ మధ్యే మండలం అయినట్లుంది. మరీ పల్లెకాదు. బస్టాండులో గోడలకంటించబడ్డ సినిమా పోస్టర్లు, ప్రభుత్వ సేవింగ్స్ పథకం పోస్టర్లు, ట్యూ

టోరియల్ కాలేజీ పోస్టర్లు, ఒక మాదిరి టౌన్ వాతావరణాన్ని సంతరించుకొంటున్నాయి.

బస్టాండునుండి ఒకటే రోడ్డు వుంది వూళ్ళోకి. ఆ రోడ్డుకటు ఇటు షాప్స్, బ్యాంకు, పోస్టాఫీసు, నాలుగు సినిమా హాల్స్, వీటికి కొద్ది దూరంలో జిల్లా పరిషత్ హైస్కూలు ఉన్నాయి.


ఆ వూరు కొత్త. తెలిసిన వాళ్ళెవరూ లేరు. ఉపాధ్యాయ వృత్తిలో వున్నాడు కాబట్టి స్కూలు వైపే దారితీశాడు సందీప్.

హెడ్మాస్టరుగారి పేరు ఎన్.ఎన్.హాప్స్. పేరు క్రింద ఎమ్.ఎ.బి.ఇడి అని వ్రాసి వుంది.

'హాప్స్' అంటే ఫారిన్ అనుకుంటూ తన గురించి వివరాలు చీటిమీద వ్రాసి ప్యూన్‌కి ఇచ్చి లోపలికి పంపాడు. ఒక్క క్షణంలో ప్యూన్ బైటికొచ్చి "రమ్మంటున్నారు" అన్నాడు. సందీప్ లోపలికొచ్చాడు నమస్కారం చేస్తూనే.

హెడ్మాస్టరుగారి టేబిల్‌మీదున్న నేమ్ ప్లేట్ చూసి, మనిషిని చూసి ఆశ్చర్యపోయాడు. ఇంతకీ ఈయన పదహారణాల తెలుగువాడు. ఎన్.ఎన్.హాప్స్ అంటే నరసింహాప్స్' అని. కొన్ని క్షణాలు ఈయన పేరు తనని తికతిక పెట్టేసింది గదా అనుకొని అమాటే ఆయన్తో అంటే చిద్విలాసంగా నవ్వాడు హాప్స్‌గారు. ఆయన ఎదుటి సీట్లో కూర్చుని తనెందుకొచ్చిందీ క్లుప్తంగా వివరించాడు. మిస్టర్ హాప్స్ కమ్యూనిస్టు భావాలుగల వ్యక్తి. ఆయన సందీప్ వచ్చిన పని వినగానే అతడేమైనా అనుకుంటాడేమోనన్నైనా ఆలోచించకుండా మొహాన్నే అనడం మొదలెట్టాడు.

"ప్చ్! ఏమిటో! యువతరం మరీ ఇలా శ్రీశ్రీ గారన్నట్లు వృద్ధులైపోతున్నారు. పన్నెండవ శతాబ్దంనాటి కవిత్వం గురించి రెండు మూడు సంవత్సరాల కాలాన్ని, మీ శక్తి సామర్థ్యాలను, విలువైన మీ మేధస్సును వృథా చేస్తారన్నమాట. నేటి సామాజిక పరిస్థితుల



గురించి ఆలోచించరేమయ్యా! ఆ కవి వ్రాసినవి ఈనాడు ఉపయోగపడతాయా? ఈనాటి సమస్యలకి పరిష్కారాలు చూపుతాయా? సమసమాజ స్థాపనకి తోడ్పడతాయా? దేశానికి పనికివచ్చేవి పాతకాలపు బూజు భావాలు చెప్పండి. నేనిలా అంటున్నానని బాధపడకండి. చెప్పేదేదైనా సరే ముక్కుకు సూటిగా చెప్పడం నాకలవాటు. మీరన్యథా భావించకండి. ఈ విషయంలో మీకు నేనేసాయమూ చేయలేను. కాకపోతే మా

మ్యాల్లో నరసింహాచార్యులుగారనే సంస్కృత పండితుడు, తెలుగు టీచరూ ఆయనే. ఆయనకిలాంటి విషయాల్లో ఆసక్తి ఎక్కువ. మీకాయన ఏదైనా సాయం చేయొచ్చు' అంటూ ప్యూన్‌ని పిలిచి.

'నరసింహాచార్యులుగారిని నే రమ్మంటున్నానని పిలుచుకురా' అన్నాడు.

ప్యూన్ వెళ్ళిపోయాడు.

సందీప్ నుదుటపట్టిన చెమట తుడుచుకున్నాడు. మిష్టర్ హాప్‌కి తను సమాధానం చెప్పగలడు కానీ... ఇప్పుడది అనవసరం. ముందు తన పని జరగాలి. వీళ్ళతో సామరస్యంగా మాట్లాడి విషయ సేకరణ చేసుకోవాలి గాని, పోట్లాట పెట్టుకోకూడదు' అని తనని తాను శాంతపరచుకొన్నాడు.

ఈలోగా,

సన్నగా, పొడవుగా, నల్ల జరీ అంచు ఎర్రపంచె, తెల్లచొక్కా, జరీఅంచు ఉత్తరీయం, నున్నని గుండుపై నెరగ్గా ముడివేసినపిలకా, నుదుట త్రిపుండ్రాలతో నరసింహాచార్యుల వారొచ్చారు.

అల్లాంటి ఆకారాన్ని ఈ మధ్యకాలంలో చూడకపోవడంతో సందీప్ కొన్ని సెకన్లు ఆయన్ని తదేకంగా చూసి లేచినిలబడి నమస్కారం చేశాడు.

సందీప్‌ని పరిచయం చేసి అతనొచ్చిన పనిని గురించి మూడుముక్కల్లో చెప్పి ఫైల్లో తలదూర్చాడు హెడ్మాష్టరు.

ఆచార్యులగారంతా విని 'రండి నాతో. బైటికెళ్ళి మాట్లాడుకుందాం' అని ముందుకు నడిచాడు.

హైస్కూలు ఆవరణలోని పున్నాగ చెట్టుకింద వున్న సిమెంటు బెంచీ మీద కూర్చున్నారిద్దరూ.

"ఊ! అయితే మీరా ప్రణవ కవి మీద రీసెర్చి చేస్తున్నారన్న మాట. ఆ పద్యాలు సేకరించిన వారి గురించి ఎంక్వయిరీ చేసి తెలుసుకోకపోయారా?" అడిగాడు ఆచారిగారు.

'వారి అడ్రస్ పత్రికాధిపతులక్కూడా తెలీదుట సరిగా. ఆ కవి ఈ గ్రామస్థుడే అని తెలిసింది. వివరాలు తెలుసుకుందామని నా ఉద్దేశం.'

'బాగానే వుంది కాని, ప్రణవ పేరుమీద కవిని గురించి నేనెన్నడూ వినలేదు మరి. ఇక్కడ ఆ కవి పూర్వీకులు ఇదివరలో ఉన్నారేమో! ఈనాడు మనకెలా తెలుస్తాయి? కాకపోతే ఇక్కడి నల్లమల కొండల్లో 'ప్రణవనాథుడ'నే పేరుగల ఈశ్వరుడున్నాడని, శిథిలమైన ఆలయం ఒకటి ఉందని, దానిగోడలమీద ఏదో వ్రాసుందని నాకు తెలిసిన కోయదొర చెప్పాడు. అప్పటినుండి పోయి చూద్దామని వుంది కాని వీలుకాలేదు. ఈనాడది మరింత దృఢపడింది. మీలాంటి కుర్రాడు తోడుంటే బాగుండననుకొనే వాణ్ణి. నేను శలవు పెట్టి వస్తాను. ఇక్కడ మీ వాళ్ళెవరైనా ఉన్నారా? ఎవరింటికొచ్చారు?' అడిగాడు ఆచారి.

"ఈ వూళ్ళో నాకెవ్వరూ తెలీదు. ఏదైనా హోటల్లో ఉందామనుకుంటున్నాను" అన్నాడు సందీప్. .

'ఫర్వాలేదు. మీరు మా ఇంట్లో ఉండొచ్చు. ఈ వూళ్ళో నివాసయోగ్యమైన హోటల్స్ ఏమీ లేవు. మొహమాటపడకండి. ఒక్క క్షణం ఇక్కడే వుండండి. నేనిప్పుడే వస్తాను' అని సెలవుచీటి హెడ్మాష్టరుగారికివ్వడానికి వెళ్ళాడు ఆచారిగారు.

మాస్టారి ఆతిథ్యం బాగానే వుంది సందీప్‌కి. ఎవరితోనో ఆ కోయవాడికి కబురుచేశారు. సాయంకాలం అయినా వాడు రాకపోయేసరికి ఇంక ఆ పూట కొండల్లోకి వెళ్ళడం కుదరదనుకున్నాడు సందీప్.

ఆచార్యులవారితో సాహిత్యగోష్ఠి రాత్రి తొమ్మిది గంటలదాకా సాగింది. సంస్కృత తెలుగుభాషల్లో పండితుడేగాక ఆయుర్వేద వైద్యంలో కూడా ఆయనకు ప్రవేశం ఉన్నట్టు కనిపిస్తోంది.

అప్పుడొచ్చాడు కోయవాడు. వాడి భాష అర్థం చేసుకోవడానికి కొద్దిసేపు పట్టింది సందీప్‌కి.

'నువ్వు తెల్లవారుజామున 5 గంటలకల్లా వస్తే బయల్దేరి వెళదాం. సాయంకాలానికి వచ్చేయొచ్చు' చివరిమాటగా అన్నారు ఆచార్యులగారు.

'అలాగేనని' దణ్ణంపెట్టి వెళ్ళిపోయాడు కోయదొర. భోజనంచేసి పడుకొన్నాడు సందీప్. కొత్తచోటు కావడంవల్ల, పి.హెచ్.డి గురించి ఆలోచనలతోనూ సరిగ్గా నిద్రపట్టలేదు సందీప్‌కి.

నరసింహాచార్యులుగారు నాలుగ్గంటలకే లేచి పూజాదికాలు పూర్తిచేసి 5 గంటలకల్లా సిద్ధమైనారు. కోయవాడు చెప్పిన టైముకి విల్లు బాణాలు తీసుకొని వచ్చాడు.



## మంచోడు

అతను బాగా సర్దుకు పోయే గుణం కల వాడని ఎలా చెప్పగలవ్?

" మొన్న సినిమాలో ఓ జంటకు సీట్లు దొరక్క అవస్థ పడుతుంటే వెతికి పెట్టాడుట.

" అందులో వింతే ముంది ?"

" ఆ జంటలో తన భార్యే నట వుంది. "

—కుమార్ శింగ్ కోలపల్లి
(నెల్లూరు)

అనుకొన్నట్టుగా 5 గంటలకే బైలుదేరి ఆ శిథిలాలయానికి చేరుకొనేసరికి ఎనిమిది గంటలయింది.

మంటప స్తంభాలువిరిగాయి. కప్పులేదు. గర్భగుడి మటుకు సరిగ్గా వుంది. యజ్ఞగుండం వుంది. సాలీళ్ళు, గబ్బిలాలు యధేచ్ఛగా విహరిస్తుయి. వాకిలికి తెరలా గట్టిన సాలెగూటిని లాగేసి కోయవాడు లోపలికి దారిచేశాడు. చెప్పులు విప్పి లోపలికొచ్చారు సందీప్ ఆచార్యులవారు.

అక్కడి ఈశ్వరుడి ప్రతిమ అద్భుతంగా వుంది. నటరాజు భంగిమలో నోటితో శంఖాన్ని ఊదుతున్నట్టుగా నిలబడ్డాడు శంకరుడు. తలపై నెలవంక, గంగమ్మలను చక్కగా చెక్కారు. శుచి, శుభ్రత లేని ఆ ప్రదేశంలో దుర్గంధం ఎక్కువసేపు నిలవనీయలేదు. బైటికొచ్చారు. గుడిచుట్టూ తిరిగి చూశారు. గుడికి ప్రక్కగా వున్న రాతిపై సంస్కృత భాషలో ఏదో రాసివుంది. ఆచార్యులవారు, సందీప్ ఇద్దరూ కలిసి కాస్సేపు తంటాలు పడి కొన్ని పదాలను పట్టుకొని చాలావరకు అర్థం చేసుకోగలిగారు. ఆ రాతి పలకపై కొన్ని భాగాలు ఎవరో సుత్తి దెబ్బలతో చెక్కినట్టుగా అక్షరాలు అలుక్కుపోయాయి. మొత్తానికి ఆచార్యులవారు దొరికినంత వరకూ పదాలను వ్రాసుకొని అర్థం చదివారు.

'ఈయన పరమేశ్వరుడు. ఇక్కడ ఈ మహాదేవుని ప్రణవనాథుడంటారు. ఈయన చాలా మహిమగల వ్యక్తి దగ్గరలోనే ఈ స్వామి పేరుతోగల గ్రామాన్ని, కొంత మాన్యాన్ని కర్నూలు ప్రాంతాన్ని పరిపాలించిన ఆనాటి ప్రభుత్వ దేవాలయానికిచ్చినట్టుగా వ్రాయబడి వుంది" ప్రభువుల వివరాలు మటుకు శిథిలమైనాయి సందీప్' అన్నారు ఆచార్యులవారు.

ఆయన కోయదొరవైపు తిరిగి "ప్రణవ అనే పేరుగల గ్రామం ఏదైనా ఈ ప్రాంతంలో వుందా?" అడిగారు.

'పన్నువ' అనే గ్రామం ఈ దాపునే ఉంది సామీ' అన్నాడు కోయదొర. బహుశ 'ప్రణవ' కాలక్రమేణా 'పన్నువ'గా మారిందేమో అన్నాడు సందీప్.

మాంసం





## నిర్మాత?

సినీనటుడు కోలుకోవాలని రోజా పూజలు చేయిస్తున్నారు. మీరు ఆయన అభిమానా?'' పూజారి విస్మయంగా అడిగాడు.

''కాదు నాయనా. ఆ నటుడితో సగం సిన్మా తీసిన నిర్మాతను'' కళ్లల్లో నీళ్లు తిరుగుతుండగా బాధగా చెప్పాడు ఆ నిర్మాత.

—బి. అనంత పద్మనాభరావు
(హైదరాబాద్)

'కావచ్చు'

'ప్రణవ కవి ఇక్కడివాడే అయివుండవచ్చు. అతని తల్లిదండ్రులు ఈ ప్రాంతంలోనే నివసించి వుంటారు. ఈ శివుడు ప్రణవనాథుడు కనక వారు తమ కుమారుడికి ఈయన పేరే పెట్టుకున్నట్లుంది. వారు శైవులు కావచ్చు! అన్నాడు సందీప్.

ఔనంటూ అతని ఎనాలిసిస్‌ని సమర్థించాడు ఆచారిగారు. సాయంకాలానికి తిరిగి కడలూరు చేరుకున్నారు. ఆ రాత్రే బైలుదేరివచ్చాడు సందీప్.

మర్నాడు ఈ విషయం ప్రొఫెసర్‌తో సంప్రదించి పి.హెచ్.డికి రిజిస్ట్రేషన్ చేయించుకొన్నాడు.

సిద్ధాంత గ్రంథ రచన కుప్రక్రమించాడు.

ఈ సందర్భంగా చాలాసార్లు కడలూరు వెళ్ళి ఆచారిగారితో కలిసి ఆ గుడిని దర్శించి ఫోటోలు తీశాడు. ఈ విషయంలో ఆచారి గారతనికి చాలా సాయపడ్డారు. అందుకని గ్రంథం మొదట్లో ఆయనకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పాడు సందీప్.

ఆనాటి దేశకాల పరిస్థితులు, కవి భావాలకి ఊపిరి పోసిన ఆనాటి సామాజిక పరిస్థితులను చాలా కూలంకషంగా తన సిద్ధాంత గ్రంథంలో వర్ణించాడు సందీప్. నవీన భావాలతో సామాజిక స్పృహ కలిగిన ఆ కవి తన కవిత్వంతో ఆనాడే బూర్జువా సిద్ధాంతాలపై ధ్వజమెత్తాడని నిరూపించాడు.

మొత్తానికి ప్రొఫెసర్లు ఐదుగురు కూడా సందీప్ వ్రాసిన ''ప్రణవ - కవిత్వంలో సామాజిక స్పృహ'' అన్న అతని సిద్ధాంత గ్రంథాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆరోజు యూనివర్శిటీ ఆడిటోరియంలో లాంఛన ప్రాయంగా సందీప్‌కి డాక్టరేట్ పట్టా ఇవ్వటానికి ఏర్పాట్లు జరిగాయి. కొందరు పుర ప్రముఖులతోపాటు అనేక మంది స్టూడెంట్స్, ప్రొఫెసర్లు తమ స్థానాల్లో కూర్చున్నారు.

హైకోర్టు జడ్జీగారు సభాధ్యక్షుడు. ఆయన మంచి సాహితీ ప్రియుడు.

పుస్తక ఆవిష్కరణ జడ్జీగారు చేశారు.

ఆ సిద్ధాంత గ్రంథంలోని పద్యాల విశిష్టతని, దాన్ని విశదీకరించి, ఆ కవిని, కవిత్వాన్ని వెలుగులోకి తెచ్చిన డా. సందీప్‌ని హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ ప్రొఫెసర్ గణపతి రావుగారు కొనియాడారు.

రసగుళికల్లాంటి కొన్ని ప్రణవ పద్యాలను అతిశ్రావ్యంగా చదవసాగారాయన. నాలుగు పద్యాలు చదివి 'ఇవి ఏడు వందల సంవత్సరాలనాటి కవి భావాలు, ఆ కవి ఎంత క్రాంతదర్శియో మనకు తెలుస్తోంది. ఆ మహనీయుని కవిత్వం...'' అని ఇంకా ఏదో చెప్పబోతుండగా.

ప్రేక్షకుల్లోనుండి 23–25 సంవత్సరాలమధ్య వయస్సుగల యువకుడొకడు లేచి.

'క్షమించాలి. ఆ పద్యాలు వ్రాసింది నేనే' అన్నాడు. సభంతా నిశ్చేష్టులైనారు. కొందరు తేరుకొని 'వీడెవడో పిచ్చివాడు లాగుంది. బైటికి పంపించండి' అని అరిచారు.

ఆ యువకుడు జనంలో నుండి గబగబ వచ్చి స్టేజీమీద కూర్చున్న జడ్జిగారి దగ్గరికొచ్చి తన చేతిలో ఉన్ననోట్ బుక్ ఒకటి ఇచ్చాడు.

'చూడండి! ఈ పద్యాలు వ్రాసింది నేను' అన్నాడు.

జడ్జిగారు ఆ పద్యాలు చదివారు.

ఇవే 'ప్రణవకవి' పద్యాలు. అదే శైలిలో మరికొన్ని పద్యాలున్నాయి.

'మరీ! ప్రణవకవీ!' అర్థోక్తిలో ఆపాడాయన.

ఆ కుర్రాడు చిరునవ్వుతో 'నేనే ఆ ప్రణవకవిని. నా కవిత్వాన్ని అచ్చులో చూసుకోవాలని ఎంతో ఉబలాటపడ్డాను. అందరిలా నేను పేరు ప్రతిష్ఠల నాశించాను. కానీ... నా పద్యాలు ఏ పత్రికకి పంపినా తిరిగొచ్చేవి. ఇప్పుడవి ఎందులో అచ్చవాబడ్డాయో వారు కూడా వీటిలో కొన్ని పద్యాలు పంపితే అప్పట్లో తిప్పి పంపారు. నిరాశలో నిస్పృహలో నాకు పిచ్చెక్కినట్లైంది. అందుకే ఈ కవిత్వం ఒక ప్రాచీన కవిదని, ఆయన పేరు 'ప్రణవ' అని వ్రాసి నేనే విద్యాధరి పత్రికకు పంపాను. కేరాఫ్ పోస్ట్‌మాస్టర్ అన్నానే గాని మా ఇంటి అడ్రసు కూడా ఇవ్వలేదు. నాక్కావలసింది పారితోషికం కాదని కూడా వ్రాసి పంపాను. ఏదైతేనేం నా కవిత్వం అచ్చులో చూసుకున్నాను. అంతేగాదు నా కవిత్వంపై సిద్ధాంత గ్రంథాన్ని కూడా వ్రాయటం నాకు చాలా ఆనందంగా వుంది' అన్నాడతను.

సభంతా నిశ్చేష్టులయ్యారు.

'ఇవిగో పత్రికాధిపతులు కేరాఫ్ పోస్ట్‌మాస్టర్ అడ్రస్‌కి నాకు వ్రాసిన అభినందన లేఖలు రెండూ' అని రెండు లేఖలు చూపించాడతను జడ్జీగారికి.

జడ్జి ఆ ఉత్తరాలు చదివారు. వి.సి కూడా చూశారు. స్టేజీమీదున్న పెద్దలంతా చదివారవి.

సందీప్ మొహం పాలిపోయింది. అతనికి స్పృహ తప్పినట్లయింది. అతని సిద్ధాంత గ్రంథాన్ని ఆమోదించిన ఐదుగురు ప్రొఫెసర్లు తలదించుకొన్నారు.

ఎన్నో కేసులకి అతి సులభంగా తీర్పునిచ్చిన జడ్జిగారు ఈ విషయంలో నిరుత్తరుడయ్యాడు.

*

అనుమానం




రాగాలాపన

